

దొంగిలించిన ఫోన్లు రికవరీ

నవతెలంగాణ పటాన్ చెరు

పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి గురైన 11మొబైల్ ఫోన్‌లను సీఈఐఆర్ ప్రత్యేక యాప్ ద్వారా పటాన్‌చెరు పోలీసులు రికవరీ చేశారు. సదరు ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ రమణకుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ యాప్‌లో మొబైల్ ఫోన్ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలను నమోదు చేసిన యాప్ వివరాలను పోలీసులకు ఇవ్వాలన్నారు. దీంతో దొంగలించబడిన ఫోన్‌లో సిమ్ కార్డు వేయగానే ఎవరు వాడుతున్నారో సులువుగా తెలుసుకుని ట్రేస్ అవుట్ చేసి ఫోన్ రికవరీ చేయవచ్చు అన్నారు. ఈ యాప్ పై ప్రజలందరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ లాలునాయక్, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే..

ఉద్యమం ఉధృతం

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ సిద్దిపేట్ కలెక్టరేట్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్మికులకు, కార్మిక సంఘాల నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. సీఐ భానుప్రకాష్ చొరవ తీసుకొని జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని పిలిపించారు. కార్మికులతో మాట్లాడించారు. కార్మికులు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా జేఏసీ చైర్మన్ తునికి మహేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి 26 రోజులుగా జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 'పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పనికి గుర్తింపు ఇవ్వాలి. పని భద్రత కల్పించాలి. కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా, పభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగానే జీవో నెం.60 ప్రకారం రూ.15,600 వేతనాన్ని గ్రామ పంచాయితీ కార్మికులకు అమలు చేయాలి. గతంలో రద్దు చేసిన పాత కేటగిరీలను పునరుద్ధరించాలి. జీఓ నెం. 510 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. కార్మికులను అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించాలి. నెలల తరబడి పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలి. ఇతర సమస్యలను పరిష్కరించాలి' అని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్ నర్సయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ నాయకులు బర్మా కొమురయ్య, యాదగిరి, మల్లయ్య, సాయిలు, వెంకటరెడ్డి, దుర్గయ్య, సమ్మయ్య 26 మండలాల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ వెల్దుర్తి: గ్రామపంచాయతీలో పని చేస్తున్న వందలాదిమంది కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మె సోమవారానికి 25వ రోజుకు చేరుకుంది. వీరికి సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ మల్లేశం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రానున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె న్యాయమైందన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.19 వేలు చెల్లించాలన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. తమకు సమ్మె నోటీసు ఇవ్వలేదని గ్రామపంచాయతీ సెక్రటరీ భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. రాష్ట్రస్థాయి కమిషనర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో నోటీసులు ఇచ్చిన అనంతరమే సమ్మె మొదలు పెట్టామన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శులు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

నవ తెలంగాణ– దౌల్తాబాద్: గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది తమ సమస్యలను పరిష్కారం చేయాలని2 6 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడంతో మండలంలోని కార్మికులంతా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి వెళ్లారు. కార్యాలయం ఆవరణలో బైఠాయించి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 26 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమ్మెలో భాగంగా సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు గంగారపు దుర్గయ్య, ఉపాధ్యక్షులు కాసర్ల సదానందం, ప్రధాన కార్యదర్శి వెముగంటి మహేందర్, సహాయ కార్యదర్శి సిరికొండ సంపత్, కోశాదికారి సాదుల వెంకటేషం, ప్రచార కార్యదర్శి వెన్న అనిల్, కార్యవర్గ సభ్యులు బత్తుల తిరుమల, నర్సవ్వ, కార్మికులు పాల్గొన్నారు.







ఈజీమనీ కోసం దారి దోపిడీలు

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగిపై దాడి, దోపిడీ
- మూడు రోజుల్లోనే కేసు చేధన
- ముగ్గురు నిందితుల రిమాండ్
- రూ.50 వేలు నగదు, ఒక కారు,స్కూటీ, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- బీడీఎల్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ–పటాన్‌చెరు

ఈజీ మనీ కోసం దారి దోపిడీ దొంగలుగా మారిన కొందరు యువకులు.. నడుచుకుంటూ వెళ్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని నిర్మానుష్య ప్రాంతంలో రోడ్డుపై అడ్డుకుని చితకబాది దొంగతనానికి పాల్పడ్డారు. మొబైల్ ఫోన్‌తో పాటు పర్స్ లాక్కుని అందులోని నగదు, డెబిట్, క్రెడిట్ కార్డులతో జల్సాలు చేశారు. ఆ దారిదోపిడి దొంగలను బీడీఎల్ భానూర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. సోమవారం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ లాలూ నాయక్, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డిలతో కలిసి జిల్లా ఎస్పీ రమణ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పటాన్‌చెరు మండలం బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటి చౌరస్తాలో బస్సు దిగి వెళ్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి రవికుమార్ పై జులై 27న పటాన్‌చెరుకు చెందిన మహమ్మద్ ఆసిఫ్, జహీరాబాద్‌కు చెందిన పల్లోళ్ల వినయ్, మేడ్చల్‌కు చెందిన బొర్రా మణిదీప్ రెడ్డి అనే ముగ్గురు యువకులు కలిసి దాడి చేశారు. అతని వద్ద నుండి మొబైల్ ఫోన్‌తో పాటు ఏటీఎం కార్డులు ఉన్న పర్స్‌ను లాక్కొని దోపిడీకి పాల్పడ్డారు. డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులకు సంబంధించి ఫోన్‌లోని లొసుగుల ఆధారంగా పిన్ సేకరించి లక్ష రూపాయలు డ్రా చేసి జల్సాలకు పాల్పడ్డారు. దీంతో బాధిత సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఫిర్యాదు చేయడంతో.. బీడీఎల్ సీఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మూడు రోజుల్లో కేసును చేదించి ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. అదుపులోకి తీసుకోని విచారించి.. రూ.50 వేలు నగదు, ఒక కారు, స్కూటీతో పాటు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కాగా ఇలాంటి నేరాల అదుపునకు ప్రజలు, వ్యాపారస్తులు వీలైనంతవరకు వారి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరస్తులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతుందన్నారు. నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసును త్వరగా చేదించినందుకు ఎస్పీ రమణ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

సమస్యల పరిష్కారానికి తపస్ ఉద్యమ బాట

రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్



నవ తెలంగాణ – సిద్దిపేట

రాష్ట్రంలో రెండు లక్షలకుపైగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల జీవితాన్ని దుర్భరం చేస్తున్న సీపీఎస్ భూతాన్ని అంతం చేయడానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టామని, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్ అన్నారు. తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమ జాగరణ కార్యాచరణలో భాగంగా రెవెన్యూ డివిజన్ అధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రజా ప్రతినిధులుగా ఉండే శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులకు ఒకనీతి తమ జీవితకాలం మొత్తం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరిచే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంకో నీతి ప్రదర్శించడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. సీపీఎస్ అంతమే తమ మొదటి ప్రాధాన్యతగా భావించి తపస్ ఈ నెల 10న కలెక్టరేట్ల ముందు, 19న హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనుందని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మురళీధర్, రాష్ట్ర బాధ్యులు శ్రీనాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వైవి శశికుమార్, శ్రీనివాసరెడ్డి, రాజమోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వసూళ్లకు పాల్పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలి

- ఆగస్టు 7న కలెక్టర్ ఎదుట ధర్నా
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య

నవతెలంగాణ–సంగారెడ్డి



వికలాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 7న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని కేవల్ కిషన్ భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తున్నామని ఒక వైపు ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో వికలాంగుల నుంచి డబ్బులు వసూలు చేస్తుండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని ఆరోపించారు. బ్యాంకు రుణాలు, వివాహ ప్రోత్సాహకం, పరికరాలు కావాలని దరఖాస్తు చేసుకుని అధికారులకు డబ్బులు ఇస్తేనే మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వలేని వికలాంగులు అర్హులైనప్పటికీ వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ స్వచ్ఛందంగా పనిచేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. వసూలు చేసిన డబ్బులను తిరిగి వికలాంగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు చెప్పుకోవడానికి వికలాంగుల సంక్షేమ కార్యాలయానికి వెళితే హేళనగా మాట్లాడుతూ.. చిన్నచూపు చూస్తున్నారన్నారు. వికలాంగుల పట్ల వివక్షత చూపుతున్న వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులపై 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ఆగస్టు 7న కలెక్టర్ కార్యాలయం జరిగే ధర్నాలో వికలాంగుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్, జిల్లా అధ్యక్షులు టి. గోపాల్ జిల్లా కార్యదర్శి ఎం. బసవరాజు పాటిల్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుక్క, ఇస్మాయిల్, జిల్లా నాయకులు ప్రకాష్ రావు, లక్ష్మణ్, మన్నె పోచయ్య, నాగయ్య గోపాల్ రెడ్డి, కొనింటి నర్సింలు, అంజయ్య ,కష్ణ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కూలీలకు న్యాయం చేయాలి

- నోవాటెక్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎదుట కార్మికుల ధర్నాకు సీఐటీయూ సంఘీభావం

నవతెలంగాణ వెల్దుర్తి



నోవాటెక్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న మహిళా కూలీలకు న్యాయం చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. మాసాపేట మండల కేంద్రంలో నోవాటెక్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఏ మల్లేశం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాసాయిపేట గ్రామానికి చెందిన మహిళా కూలీలు కంపెనీలో పది సంవత్సరాలుగా పనిచేస్తూ జీవనోపాధి చెందుతున్నారన్నారు. ఇటీవల కాంట్రాక్టర్ మారడంతో తెల్ల కాగితంపై సంతకాలు చేయించుకొని తక్కువ వేతనానికి పనులు చేయమంటున్నారని, లేదంటే వెళ్లిపొమ్మనడం సభాంజితం కాదని తెలిపారు. తెల్ల కాగితంపై ఏమి రాసిరో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే కంపెనీ రోహిణి ఫీడ్ కంపెనీతో నడిచేదని, అందులో కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు ఉండేవన్నారు. నోవాటెక్ పేరు మార్చిన అనంతరం నాలుగు నెలల క్రితం తెల్ల కాగితంపై సంతకాలు చేయించుకొని వేరే కాంట్రాక్టర్‌కు బదిలీ చేసి కార్మికులను మోసం చేసిందన్నారు. కార్మికులను మోసం చేయడానికి ఇదో కుట్రగా భావించాలన్నారు. తక్షణమే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెల్ల కాగితంపై సంతకాలు చేయించుకున్న కాగితాలను తిరిగి కార్మికులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిశ్రమ కార్మికులుగా వీధుల్లోనికి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ యజమాన్యం దిగిరాకపోతే కార్మిక శాఖను భాగస్వామ్యం చేసి కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

ఇస్సదారులకు న్యాయం చేయండి

- జీవో 81ని సవరించాలి
- పాత పద్ధతి కొనసాగించాలి
- లేనిపక్షంలో కోర్టుకు వెళ్తాం
- జిల్లా గ్రామ సేవకుల సంఘం డిమాండ్
- కలెక్టరేట్ వద్ద ధర్నా
- అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ – మెదక్



మెదక్ జిల్లా గ్రామ సేవకులు, నిరుడి ఇస్సదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 81 వలన ఇస్సదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తాతల కాలం నుండి ఇస్సాలవారీగా ఈ వృత్తిని స్వీకరించి జీవనాధారంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏకపక్ష నిర్ణయంతో జీవో 81 ప్రవేశపెట్టి అసలుదారులనే పర్మనెంట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అసలుదారులను పర్మినెంట్ చేయడంతో పదిమందికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోతో తమ బతుకులు రోడ్డుమీదికి వచ్చే అవకాశం ఉందని గ్రామ సేవకుల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వెంటనే పాత పద్ధతిని కొనసాగించాలని, లేదా ఇస్సదారులకు ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేసి కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ధర్నాకు అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల గ్రామ సేవకులు కృష్ణయ్య, మొగులయ్య, వినోద్, బిక్షపతి, సాయిలు, బిక్షపతి, మైపాల్ ఆయా గ్రామాల గ్రామసేకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ – మెదక్

ప్రజావాణికి వచ్చిన ప్రజా సమస్యలను అధికారులు వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో భూ సమస్యలపై 20, వివిధ శాఖలకు సంబంధించినవి 53 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రంలో అదనపు కలెక్టర్ జి . వెంకేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ పాల్గొన్నారు.

ప్రజావాణి లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించండి

అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓ చక్కని వేదిక ప్రజావాణి అన్నారు. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకంతో వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 58 దరఖాస్తులు వచ్చాయి. అలాగే జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మహిళ ప్రసవం

నవతెలంగాణ జిన్నారం







పాఠశాలలో మహిళ ప్రసవించిన సంఘటన జిన్నారం మండలం పెద్దమ్మగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు, డాక్టర్ల కథనం ప్రకారం... పశ్చిమ బెంగాల్‌కు చెందిన మహిళ మతిస్థిమితం లేని పరిస్థితులో స్థానికంగా ప్రాథమిక పాఠశాలలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. గమనించిన గ్రామస్తులు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, పోలీసులకు, గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన జిన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయరావు, జిన్నారం పిహెచ్సి డాక్టర్ కోమల తారక్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వెంటనే తల్లీబిడ్డను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఆ మహిళ మరో ఆడపిల్ల కూడా జన్మంచినట్లు డాక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన సహారాతో పాటు పిల్లలు ఆరోగ్యవంతంగా ఉన్నట్లు డాక్టర్ కోమల తారక్ తెలిపారు. మొదట ఆడపిల్ల ప్రసవించిన నేపథ్యంలో పరిస్థితిని గమనిస్తే ట్విన్స్ ఉన్నందున సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

పైతర మంజీరా నదిలో మొసలి కలకలం

భయాందోళనకు గురవుతున్న రైతులు

నవతెలంగాణ– కొల్చారం



మండల పరిధిలోని పైతర గ్రామ శివారు మంజీరా నదిలో సోమవారం భారీ మొసలి కలకలం రేపింది. ఆ గ్రామానికి చెందిన రైతు బోయిని ఎల్లేశంతో పాటు పలువురు రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం మంజీరా వైపు వెళ్లారు. ఈ క్రమంలో మంజీరా నదిలోని ఓ బండరాయిపై భారీ మొసలి కనిపించింది. దీంతో కూలీలు, రైతులు అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. గతంలో ఓ గొర్రెల కాపరికి చెందిన గొర్రెపిల్లను మొసలి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వారంలో ఏదోఒక రోజు మొసలి ప్రత్యక్షమై కనిపిస్తుందని తెలిపారు. భయం గుప్పిట్లో వ్యవసాయ పొలాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించాలని కోరారు.

బ్రిడ్జి నిర్మాణమే రైతుకు శాపం

నవతెలంగాణ–అక్కన్నపేట



అక్కన్నపేట మండలం ధర్మారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి కోల పరశురాములుగౌడ్ అనే రైతు వరి పొలం పూర్తిగా మునిగిపోయింది. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు ఎకరాల భూమిలో నాటు వేస్తే ఇటీవల కురిసిన వర్షాలకు నీటితో పాటు మట్టి పొలంలోకి చేరిందన్నారు. దీనికి కారణం కొత్తగా నిర్మించిన బ్రిడ్జి అని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తిస్థాయి పనులు చేయకుండా వదిలి వేయడం వల్ల ఆ బ్రిడ్జి పక్కన పోసినటువంటి మట్టి అంతా పొలంలోకి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి కట్టే సమయంలో సదరు కాంట్రాక్టర్ నా పొలానికి అడ్డుగా బేస్మెంట్ వేస్తా అని చెప్పి మోసం చేశాడని, సగం పనులు చేసి వెళ్లిపోవడం వల్ల రెండు ఎకరాల పంట నాశనం అయిందని కన్నీరు మున్నిరుగా వినిపించాడు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

ఓటాబందీ గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించాలి

– జిల్లా అధ్యక్షులు కాల్వ నరేష్

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



ఓటాబందీ గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు కాల్వ నరేష్ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మద్యం మత్తులో తండ్రిని హతమార్చిన కొడుకు

నవతెలంగాణ–కోహీర్

మద్యానికి బానిసైన ఓ కొడుకు కన్న తండ్రితో గొడవపెట్టుకుని హతమార్చిన ఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం మాజిరెడ్డిపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. జహీరాబాద్ సిఐ రాజు, కోయిర్ ఎస్సై సురేష్ లు తెలిపిన వివరాల ప్రకారం.. కోహిర్ మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాకలి దిలీప్ అనే యువకుడు నిత్యం మద్యం సేవించి తండ్రి చాకలి నరసింహులు(55)తో గొడవపడేవాడు. అయితే ఆదివారం కూడా మద్యం మత్తులో ఉన్న దిలీప్ తన తండ్రితో గొడవపడి కర్రతో కొట్టాడు. దీంతో నరసింహులు తీవ్రంగా గాయపడటంతో సంగారెడ్డి ప్రభుత్వా సుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఇదిలా ఉండగా దిలీప్‌కు మూడేళ్ల కిందట వివాహమైంది. అయితే దిలీప్ అలవాట్లు నచ్చక భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది.

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించాలి




నవతెలంగాణ–మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని చేర్యాల డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి, మద్దూరు జేఏసీ కోకన్వీనర్ రామడుగు బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గం ఉన్న చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మద్దూరు గ్రామ శాఖ జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. జేఏసీ గ్రామ గౌరవ అధ్యక్షునిగా రాచకొండ ఉప్పలయ్య, అధ్యక్షునిగా బూరుగు రాజు,కో కన్వీనర్ ఎండి జిలాని సిద్ధిక్,కోశాధికారి బొప్పె నాగయ్య,నాయకులు రాచకొండ సాయిలు, చిలుక చంద్రయ్య, చిలక దశరథ, రమేష్, నరసయ్య, బూరుగు సాయిలు, లక్క పల్లి సత్యనారాయణతో గ్రామ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యా శాఖ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి

నవ తెలంగాణ కొండపాక



ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని తీసుకొచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అనేక ఉద్యమాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలపై స్కూల్ ఆఫ్ డైరెక్టర్ నిషేధం విధించడం సిగ్గుచేటన్నారు. దేవసేనగారికి నిజంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలుగా అధికారులు వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని నెలలు కావస్తున్న మెజార్టీ పాఠశాలల విద్యార్థులకు ఇంకా పాఠ్యపుస్తకాలు ,స్కూలు యూనిఫామ్స్ అందలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు కూడా అందుబాటులో లేవని ,వీటిపై ఆలోచించాల్సిన దేవసేన గారు విద్యార్థి సంఘాలను, మీడియాను నియంత్రించే అదనపు పని ఎందుకు చేస్తున్నారో సమాజానికి అర్థం కావట్లేదని ఆరోపించారు. తక్షణమే దేవసేన గారు ఇచ్చిన సర్క్యులర్ ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

మంత్రిని కలిసిన కార్పొరేటర్ పుష్ప కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ ఆర్థిక మరియు వైద్యారోగ్య మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం డివిషన్లో ఉన్న సమస్యల గురించి మంత్రితో చర్చించి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులూ బూరుగడ్డ నగేష్, కుమారుడు బూరుగడ్డ రాకేష్ పాల్గొన్నారు.

టీజీఓస్ భవన నిర్మాణానికి భూమి కేటాయింపు



నవతెలంగాణ-సంగారెడ్డి

టీజీఓస్ అసోసియేషన్, సంగారెడ్డి జిల్లా యూనిట్ కోసం భవన నిర్మాణానికి ప్రభుత్వం భూమిని కేటాయించింది. ఈ మేరకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా టీజీఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సత్య నారాయణ, భూసేకరణ ఇంచార్జి అరుణ్ కుమార్, సంగారెడ్డి టీజీవో ప్రెసిడెంట్ డా.డి.వైద్యనాథ్ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ మాట్లాడుతూ.. టీజీఓస్ భూమి కేటాయించినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, శ్రీనివాస్ రెడ్డిలకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ ఎక్సైజ్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రావు, టీజీఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి హరికృష్ణ, టీజీఓ హైదరాబాద్ నగర కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, అదనపు పిఎస్. అంబటి శ్రీనివాస్, పిఎస్. సుశీల్ కుమార్, పి.ఎస్. సత్యనారాయణ, టీజీవో సంగారెడ్డి జిల్లా కోశాధికారి డా"సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శి మధులత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (ఆగస్టు 1వ నుంచి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని పోతన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చల్ల సాయిరెడ్డి సోదరుడు చల్ల బాల్‌రెడ్డి మృతి చెందారు. దీంతో మృతుని ఇంటికి వెళ్ళి ఆయన కుమారుడు శ్రీనివాస్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు క్రర రమేష్ చౌహాన్,మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు పుచ్చ నర్సింలు ముదిరాజ్, సర్పంచ్ లావణ్య క్రిష్ణ, డీఎస్ టి తండా సర్పంచ్ రవీందర్, నాయకులు గోపాల్ రెడ్డి, శంకర్, విఠల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన జంగయ్య భార్య లక్ష్మికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.15,500 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి నారాయణఖేల్‌లోని తన క్యాంప్ ఆఫీసులో బాధితురాలి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఓ వరంలా మారిందన్నారు. అర్హులైన పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ నారాయణ నాయక్, నాయకులు రాజు పాటిల్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చెట్ల తొలగించడానికి వేలం పాట



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చెట్ల తొలగింపునకు సోమవారం వేలం పాటలు నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలలో జోగిపేట పట్టణానికి చెందిన హుసేని రూ.16 వేలకు వేలంపాట దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన 6 మంది చెట్ల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో ఏడు వేపచెట్లు, 1 కానుగ చెట్లు ఉన్నాయి. మొత్తం చెట్లకు గాను ఒక్కొక్క చెట్టుకు అటవీ శాఖకు రూ.500 చొప్పున డిడి చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన రూ.12 వేలు ఆసుపత్రి అకౌంట్లో జమ చేయాల్సి ఉంటుందని డాక్టర్ రమేష్ కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ అనూష, ఆస్పత్రి సిబ్బంది రమేష్, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం


రామచంద్రపురం డివిజన్‌లోని సాయినగర్ కాలనీ జరుగుతున్న డ్రయినేజీ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత లోపం లేకుండా త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేస్తున్నారో లేదో చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వారితో కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జెండా విరగొట్టిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మనూర్ మండలం కేంద్రంలోని దోవూర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జెండాను గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారని.. నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల ఇంత వివక్షత చూపించడం సరికాదన్నారు. ప్రపంచ దేశాలు ఆయన్ను ఒక మహాత్ముడిగా పొగుడుతుంటే.. మనదేశంలో ఇలా అవమానపరచడం ఎంతవరకు సమంజసమన్నారు. అంబేద్కర్ అందరివాడని కొనియాడారు. కాగా జెండా విరగొట్టిన దుండగులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. లేనియెడల ఛలో మనూర్ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు గణపతి, శివానంద్, సామాజిక సంఘం డివిజన్ అధ్యక్షులు నర్సింలు, రాజ్ తదితరులు పాల్గొన్నారులి

కల్హేర్ ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కల్హేర్

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నేతలు కల్హేర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై బి.వెంకటేశంను సోమవారం కలిసి శాలువతో సన్మానించారు. పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల కాంగ్రెస్ పార్టీ భాస్కర్ సెట్, మాజీ ఆత్మ చైర్మెన్ విర్‌శెట్టి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మాలదొడ్డి తుకారాం, నారగౌడ్, వడ్ల సాయిరాం, శ్రీకాంత్ గౌడ్, ఉప్పరి మంచేందర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతియుత ర్యాలీ



నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత ర్యాలీ చేపట్టారు. స్థానిక చర్చి నుంచి ర్యాలీగా వెళ్లి నాయబ్ తహశీల్దార్ రాజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి అంబే ద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అత్యాకాండ విషయమై కుల అహంకారంతో విర్రవీగుతున్న సంఘ విద్రోహ శక్తుల దుశ్చర్యలను నియంత్రించాలన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రలను జోక్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కవి గాయకులు రామచందర్ భీమ్ వంశీ,రాయికోటి నర్సింలు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లకలకతో జాగ్రత్త

నవతెలంగాణ-ఝరాసంగం

కండ్లకలక పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి రమ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో క్యాంపు నిర్వహించి చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించారు. కాగా గ్రామంలో 35 కేసులను గుర్తించినట్టు చెప్పారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలసట, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, కండ్లు మండడం వంటి తదితరు లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు.

ఆత్మకూర్ నగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆత్మకూర్ నగేష్ జన్మదినం సందర్భంగా 'ఆత్మకూరు నగేష్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో పట్టణంలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆత్మకూరు నగేష్‌ను శాలువాతో సత్కరించి కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జాబ్ మేళాలో భాగంగా ఉద్యోగం సాధించిన వ్యక్తికి సదరు సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్‌ను అందజేశారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. పుట్టినరోజు నాడు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆత్మకూరు నగేష్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ మాట్లాడుతూ.. ఈ మెగాజాబ్ మేళాకు 100కు పైగా కంపెనీలు వచ్చాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఐటీ మినిస్టర్ కేటీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో తిరుగుతూ నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని.. వారిని దృష్టిలో ఉంచుకుని వందకు పైగా కంపెనీలను ఒకేచోటుకు తీసుకువచ్చామన్నారు. పదో తరగతి నుండి పీజీ, డిప్లమా, ఇంజనీరింగ్, వారికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ సద్వినియో గం చేసుకున్న నిరుద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చిన వారికి భోజన సౌకర్యం కూడా కల్పించినట్టు చెప్పారు. మెగా జాబ్ మేళా విజయవంతం కోసం కృషిచేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్విన్, సిద్దేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు





నవతెలంగాణ-జోగిపేట

గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు వారి పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 26 రోజులుగా సమ్మె చేసున్నా.. కనీసం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. అందోల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీ సిబ్బంది అనేక రకాల పనులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నా.. వారికి మాత్రం చాలీచాలనీ వేతనాలు ఇవ్వడం సరికాదన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందని.. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో జులై 6 నుంచి సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. సమ్మె చేస్తుంటే.. వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు.కార్మికుల బాధ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. వెంటనే బెదిరింపులు ఆపి సమస్యను పరిష్కరించాలన్నారు. జీవో 60 ప్రకారం వారికి రూ.15,600, రూ.19,000, రూ.22,000 వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కారోబర్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, అందోల్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు వీరేశం, శ్రీనివాస్, వీరేశం, గంగా రాములు, సత్యయ్య, లక్ష్మయ్య, సామెల్ సాయిలు, సత్తయ్య సుకుమార్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మండలంలోని సమ్మె శిబిరం వద్ద సోమవారం వంటావార్పు నిర్వహించి సహపంక్తి భోజనా లు చేశారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటిదాకా అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, యూనియన్ నాయకులు శేఖర్, బుచ్చయ్య, రామచందర్, నగేష్, మాణిక్యం, రాధాకృష్ణ, రాజయ్య రాజేందర్, రాములు, సంజీవ్, భాస్కర్, గౌస్, ముస్తఫా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావానికి మారుపేరు రామచందర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఉద్యోగంలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి 'వాచ్మెన్ రాంచందర్' అని అమీన్పూర్ ఎంపీపీ దేవానంద్, ఎంపీడీఓ మల్లేశ్వర్ తెలిపారు. రామచంద్రాపురం పట్టణంలోని అమీన్‌పూర్ ఎంపీపీ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయ వాచ్మెన్ రామచందర్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేవానంద్, ఎంపీడీవో మల్లేశ్వర్లు మాట్లాడుతూ.. రామ్ చందర్ వాచ్మెన్‌గా ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తూ అంకితభావంతో అందరి మన్ననలు పొందారన్నారు. మృదు స్వభావి, క్రమశిక్షణకు మారుపేరు అయిన రామచందర్ నేడు పదవీ విరమణ చేస్తున్నందుకు ఒక రకంగా ఆత్మీయున్ని కోల్పోతున్నామనే బాధ కలుగుతున్నదన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని రామచందర్ తన మిగతా జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామచందర్‌ను అందరూ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మల్లికార్జున్, నీలాదేవి, శ్రీనివాస్, మల్లేశం, రాజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో రోగాల నివారణ



నవతెలంగాణ-జహీరాబాద్

పరిశుభ్రతతో రోగాలను నివారించవచ్చని రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సంగమేశ్వర పాటిల్, ఎన్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్-4లో గల 50 మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ డాక్టర్ భవ్య డెంటల్‌తో పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. వర్షాలు కురవడంతో దోమల పెరిగి అంటువ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నదన్నారు. అందువల్లనే ముందస్తుగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిశుభ్రత అనే అంశంపై ప్రచారం నిర్వహించడంతోపాటు విద్యార్థులకు దంత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం పిల్లలందరికి టూత్ బ్రషులు, పేస్టులు పంపిణీ చేశారు. తదనంతరం స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ వైద్యశాల సుపరింటెండెంట్ డాక్టర్ శేషు, సహాయ గవర్నర్ పి. మహిపాల్ రెడ్డి, సభ్యులు సీజె నోయెల్, నాగభూషణం, లక్ష్మయ్య వెంకటేశం, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గంలోని దళితులందరికీ 'దళిత బంధు'ను ఇవ్వాలని 'దళితబంధు సాధన సమితి' సంగారెడ్డి జిల్లా కమిటీ కన్వీనర్ రామచంద్ర డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పోలీస్ రామచందర్ అధ్యక్షతన సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'దళితబంధు సాధన సమితి' సంగారెడ్డి జిల్లా కమిటీ కన్వీనర్‌గా పోలీస్ రామచందర్, కో కన్వీనర్లుగా పెద్ద గీత, జె. ఏసురత్నం, కిషన్, చెంద్రయ్య, ప్రేమనందం, మల్లేశం, పూర్ణచంద్రరావు, లింగం, భాస్కర్, సురేష్, రవీందర్, సాయికిరణ్, మొగులయ్య అందెల, శివకుమార్, కిషోర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కన్వీనర్ రామచంద్ర మాట్లాడుతూ.. నియోజకవర్గాల్లో 45 వేల నుంచి 50 వేలమంది దళిత ఓటర్లు ఉన్నారని.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 11 వందల మందికే దళితబంధు ఇస్తామనడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో 'మా ఓట్లు మీకు అక్కర లేదా' అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిన్నారంలో న్యాయస్థానాన్ని త్వరగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల, జిన్నారం మండలాలకు చెందిన ప్రజలు సంగారెడ్డిలోని కోర్టుకు వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని.. కాబట్టి జిన్నారంలో కోర్టును ఏర్పాటు చేయాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు. నర్సాపూర్ నుంచి కోర్టును తీసివేయడంతో.. జిన్నారంలో సివిల్ జూనియర్ కోర్టును ఏర్పాటు చేయాలంటూ సంగారెడ్డి న్యాయవాదులు అంతా కలిసి ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకు వెళ్లగా.. పభుత్వం ఆమోదించినప్పటికీ ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడం సరికాదన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని జిన్నారంలో న్యాయస్థానాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని ఉజలంపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సంజీవ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఉజలంపాడ్‌కు వెళ్లి మృతుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. అనంతరం సంజీవ్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో సీఎం సహాయ పథకం కింద మంజూరైన రూ.5,00,000 ఎల్ఓసినీ అందజేశారు. మృతుని కుటుంబ పరిస్థితి మరియు పిల్లల భవిష్యత్ దృష్ట్యా దళితబంధు పథకం ద్వారా రూ.10,00,000 అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, జిల్లా జాగృతి అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికర్,వారి కుటుంబీకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

అలాగే సిర్గాపూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సంజీవ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

పలు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఎస్పీఎస్ లోపలికోట, చాకలికేరి పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు సోమవారం ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 1907లో 15 తరగతి గదులతో నిర్మితమైన సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరిందన్నారు. ఏ క్షణమైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు తెలియజేసి.. వెంటనే పాఠశాలను కూల్చి వేయిస్తామన్నారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భవన నిర్మాణ పనులను పరిశీలించి.. వెంటనే పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. చాకలకేరిలోని ప్రభుత్వ ఎన్‌యుపీఎస్ సదాశివపేట పాఠశాలలను సందర్శించారు. ప్రస్తుత పాఠశాలను కూల్చి వేసి నూతన భవనం నిర్మాణం చేయడం లేదా అని ప్రశ్నించగా.. మేజర్ రిపేరు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని వారు తెలిపారు. విద్యార్థులను పలు అంశాలను అడిగి తెలుసుకుని బాగా చదివి అందరూ పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.అంజయ్య ప్రధానోపాధ్యాయులు గుండప్ప పాల్గొన్నారు.

వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇటీవల కురిసిన వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డి మహబూబ్ ఖాన్ అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ.. వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30 వేల ఇచ్చి ఆదుకోవాలన్నారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని ఏరియల్ సర్వే నిర్వహించాలని.. ఇల్లు కూలిపోయిన నిరుపేదలకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజే యాలని కోరారు. రేషన్ కార్డుదారులకు రెండు నెలల పాటు ఉచిత రేషన్ పంపిణీ అందించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయా లన్నారు. తెగిపోయిన చెరువులు, కుంటలు, నాళాలను పునరుద్ధరించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్, ఎంఏ. రహ మాన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు షఫీ అహ్మద్, కాశీనాథ్, నర్సింలు అనురాధ సదాశివపేట పట్టణ కార్యదర్శి వినోద, కంది మండల కార్యదర్శి కాజా నాయకులు ఆర్ లక్ష్మి, మహే ష్ మోహన్, బుజ్జమ్మ, సమద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సేఫ్టీకిట్స్ అందజేత



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని మున్సిపల్ చైర్మెన్ నివాసంలో 'వీ ఫర్ యూ ఫౌండేషన్' చైర్మెన్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ సిబ్బందికి సుమారు లక్ష రూపాయలు విలువచేసే వాటర్ ఫీల్డ్ బ్యారియర్, సేఫ్టీ కోన్స్, గం బూట్స్, ప్లాస్టిక్ చైన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్, హ్యాండ్ గ్లౌజ్‌ను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ కౌన్సిలర్స్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ముందుగా వీ ఫర్ యూ ఫౌండేషన్ చైర్‌పర్సన్ వినోద్‌కు ధన్యవాదాలు తెలిపారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఈ ఐటమ్స్‌ను మున్సిపల్ సిబ్బందికి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారి ఫౌండేషన్ తరపు నుంచి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్స్ బాశెట్టి కృష్ణ, రాజు, కోఆప్షన్ మెంబర్ రాములు, బీఆర్ఎస్ నాయకులు, ఉపేందర్‌రెడ్డి, చంద్ర శేఖర్, ప్రమోద రెడ్డి, గోపాల్, జగదీష్, మైపాల్ రెడ్డి, శ్రీరామ ులు, శ్రీధర్, సంగమేశ్వర్, రాజు, తిలక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లోతట్టు కాలనీల సమస్యల పరిష్కారంలో విఫలం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గత మూడేండ్లుగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలో గల నందన్‌రతన్ గ్రైడ్ కాలనీలోని ఇండ్లు చిన్నపాటి వర్షానికే నీట మునుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సి.గోదావరి అంజిరెడ్డి ఆరోపించారు. సోమవారం గోదావరి అంజిరెడ్డి నందన్‌రతన్ గ్రైడ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ చిన్నపాటి వర్షానికి ఇండ్లన్నీ మునిగి ఉన్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదని విమ ర్శించారు. అదేవిధంగా డెవలపర్‌కి పక్కన చెరువు ఉండగా ఏ విధంగా అనుమతులు ఇచ్చారని, డెవలపర్ కూడా డ్రయినేజీ వాటర్‌కు పరిష్కారం చూపించకుండా ఇండ్లన్ని అమ్ముకొని వెళ్లడం జరిగిందన్నారు. గత మూడేండ్లుగా వరద నీరు చేరుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఇక్కడే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, బీజేపీ నాయకులు జైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, మల్లేష్, మహిళా నాయకురాలు పూర్ణిమ, బసవమ్మ, గీత, కాలనీవాసులు మిశ్రా, సత్య, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపుల ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన, వార్డుల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి.. ప్రజలకు చికిత్సలు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని బీఆర్ఎస్ నాయకులు దత్తాత్రి అన్నారు. పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన క్యాంప్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనరల్ వ్యాధులు, సీజనల్ వ్యాదులు, కంటికి సంబంధించి కొత్తరకం వైరస్ వ్యాప్తి చెందుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స చేసుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని.. దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శోయాల్, ఏఎన్ఎం పుష్పంజలి,ఆశ వర్కర్ వరకూమారితోపాటు విది పెద్దలు, సంగమేశ్వర్, బక్కప్ప, మల్లికార్జున్, మోయిజ్, ఫాయాజ్, అక్రమ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

తెగిన రోడ్డుతో ప్రయాణికులకు ఇక్కట్లు



నవతెలంగాణ-జిన్నారం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయినిచెరువు అలుగు పారడంతో.. జిన్నారం నుంచి జంగంపేటకు గల ప్రధాన రహదారిలోని కల్వర్టు వద్ద రోడ్డు తెగిపోయింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సువారు 20 గ్రామాలకు రాకపోకలు ఇబ్బందికరంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. మండల కేంద్రమైన జిన్నారం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లేవారితో పాటుగా హైదరాబాద్ నగరానికి వెళ్లేవారికి కూడా ఇదే ప్రధాన రహదారి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు.



సికింద్లపూర్‌లో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండలంలోని సికింద్లపూర్ గ్రామంలో తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్సై రవికాంత్ రావుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని తిరుగుతూ వాహనాలతో పాటు అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు ఉన్నారా అని ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని 20 మోటార్ సైకిళ్లను సీజ్ చేసినట్టు ఎస్సై రవికాంతరావు తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దాని ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీవీఆర్ఐటిలో ఐపెక్ గో కార్టు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఈ నెల 3, 4 ,5 తేదీలలో జాతీయ స్థాయి ఐపెక్ 2023 గో కార్ట్ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే తెలిపారు. ఈ కార్యక్రమం బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తరపున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయిలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్, ,ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొని వారు తయారుచేసిన వాహనాన్ని ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కళాశాల వైస్ ఛైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ సందర్శించి పరిశీలించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

కళ్యాణలక్ష్మితో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి

రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



పేదింటి ఆడపిల్ల వివాహానికి పెద్దన్నగా మారి ఆడపిల్ల వివాహానికి కళ్యాణలక్ష్మి పథకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుంటున్నట్టు రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి మంజూరు కాగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణలో తీసుకువస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి పాండు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీ టీమ్స్

- ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలి
- ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

నవతెలంగాణ-మెదక్

మహిళలకు, బాలికలు, విద్యార్థినులకు షి టీమ్స్ అండగా నిలుస్తున్నాయని, వేధింపులకు గురైన వారు మౌనం వీడి నిర్భయంగా ముందుకు కదలాలని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వర్షాల జాగ్రత్తలపై వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు, బాలికలకు, విద్యార్థినులకు షీ టీవమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందజేస్తాయని తెలిపారు. మహిళల భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన షీ టీం ఫిర్యాదుల క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను జిల్లాలోని బస్‌లు, బస్ స్టాండ్లు, సినిమా హల్లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్‌కు ఫిర్యాదు చేయాలనుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదల చుకుంటే ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100, షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08452-223533లకు ఫోన్ చేయాలన్నారు. ఎవరికి తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్లల్లో తిరుగుతున్నారని వెల్లడించారు. బాల్య వివాహాల సమాచారాన్ని 1098 కు ఫోన్ చేసి తెలియజేయాలలన్నారు. జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెదక్ డిఎస్పి ఫణీంద్ర, తూప్రాన్ డిఎస్పి యాదగిరిరెడ్డి ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పనిచేయడం జరుగుతుందన్నారు. షీటీమ్ ఏఎస్ఐలు లక్ష్మి, రుక్సానా, కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్, నవీన్ కాంత్, స్వరూప, శ్రీనివాస్ ఉన్నారు.





జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

ఎస్పీ రోహిణి ప్రియదర్శి

నవతెలంగాణ-మెదక్



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఆగస్ట్ 1 నుంచి 31వ తేది వరకు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సోమవారం తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కావున జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మెదక్ నియోజకవర్గానికి అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం హవేలి ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల (సీడీపీ) నుంచి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ స్థానిక సర్పంచ్ నార్ల సంధ్యరాణి సాయిలు, ఎంపీటీసీ జ్యోతి సిద్ది రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కుర్మ సంఘ నాయకులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం మల్లికార్జున స్వామి దేవాలయంలో నాయకులు, గ్రామస్తులతో గ్రామం, రైతుల సమస్యల గురించి చర్చించారు. కొత్తపల్లి, రాజీపేట గ్రామాల రైతులు నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుంచి కరెంట్ లైన్ సరిగా లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్సీ టీఎస్ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్, జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడి రోడ్డు వెంబడి నూతన కరెంట్ లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధుడు ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేయగా అక్కడే ఎంపీడీఓకు సమస్యను పరిష్కారం చేయాలని సూచించడంతో పాటు నిత్యావసర వస్తువుల కోసం ఆ వృద్ధుడికి ఎమ్మెల్సీ ఆర్థిక సహాయం చేశారు. ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ నార్ల సంధ్యారాణి సాయిలు, స్థానిక ఎంపీటీసీ జ్యోతి సిద్ది రెడ్డి, సర్పంచ్‌లు మహిపాల్ రెడ్డి, మన్నె లక్ష్మీనారా యణ, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు శ్రీను నాయక్, చిట్యాల శ్రీనివాస్, ప్రవీణ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపాల రావు, పార్టీ నాయకుడు భిక్షపతి రెడ్డిలు ఉన్నారు.

అలుగు పారుతున్న తూప్రాన్ పెద్ద చెరువు

ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ ఛైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : చెరువుల పునరుద్ధరణ చేపట్టడంతోనే భారీ వర్షాలు పడి గ్రామాలలోని చెరువులు నిండు కుండలను తలపిస్తూ అలుగులు పారుతున్నాయని మున్సిపల్ ఛైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా లోనే అతి పెద్ద చెరువు తూప్రాన్ చెరువు నిండి అలుగు ప్రవహిస్తున్న సందర్భంగా సోమవారం మున్సిపల్ ఛైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ ఇంత భారీ వర్షాలు కురిసినా సీఎం కేసీఆర్ ముందు చూపుతో మిషన్ కాకతీయ వల్ల ఒక్క చెరువు కూడా తెగిపోలేదని తెలిపారు. గొలుసు కట్టు చెరువులను అభివృద్ధి చేయడం వలన తెలంగాణలోని ప్రతి చెరువు నిండి పారుతున్నాయని తెలిపారు. పెద్ద చెరువు నిండడంతో ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అక్కడి నుంచి చెరువు కట్ట క్రింద ఏర్పాటు చేస్తున్న పార్క్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ , కమిషనర్ మోహన్ , కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, రఘుపతి, సత్య లింగం, టౌన్ ప్రెసిడెంట్ సతీష్ చారి, మూడవ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు ఉపేందర్, సిద్దిరాములు, ఏర్పుల బాల్ రాజ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని రజక్ పల్లి, కాశీంపూర్ గ్రామాలలో సోమవారం సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నిధుల నుంచి సీసీ రోడ్డు కోసం రూ.10 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో సీసీ రోడ్లు వేయాలని పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు, సీసీ రోడ్ల కోసం నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ సునీత నాగరాజ్, ఉపసర్పంచ్ సత్యనారాయణ గౌడ్, వైజయంతి, పుట్టి అక్షయ్ కుమార్, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, చల్మెడ ఉపసర్పంచ్ రమేష్ , కల్వకుంట రవీందర్ రెడ్డి, శివప్రసాద్, వార్డు మెంబర్ సుభాష్, కుంట లతా, మాజీ సర్పంచ్ కాసిం పూర్ నారా గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

మనోహరాబాద్ ఎస్ఐగా కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మనోహరాబాద్ ఎస్ఐగా కరుణాకర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మనోహరాబాద్ ఎస్సైగా విధులు నిర్వహించిన సందీప్ రెడ్డికి సీఐగా ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్లారు. కాగా తొగుటలో విధులు నిర్వహిస్తున్న కరుణాకర్ రెడ్డిని మనోహరాబాద్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు రావడంతో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని మనోహరాబాద్ ఎంపీటీసీ పొట్టోళ్ల లతా వెంకట్ గౌడ్, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్, నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ మండల మైనార్టీ నాయకులు జావిద్ పాషా ఇర్ఫాన్ తదితరులు ఎస్సై కరుణాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రకటనకై ఫోన్లో ఆసక్తిగా ఎదురుచూస్తూ నిరసన





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో కార్మికులు వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసనలు తెలుపుతున్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ ఏదైన పరిష్కారం చూపుతాడో అంటూ కార్మికులు ఆసక్తిగా సెల్ ఫోన్‌లో క్యాబినెట్ సమావేశాన్ని ఫోన్‌లో చూస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె 26వ రోజుకు చేరుకుంది. కార్మికులు గత 25 రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం మాత్రం సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ప్రకటన చేయకపోవడం విచారకరమన్నారు. సోమవారం నిర్వహిస్తున్న రాష్ట్ర క్యాబినెట్‌లోనైనా కార్మికుల సమస్యలపై ఏదైనా ప్రకటన చేస్తుందా అని కార్మికులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామపంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : పంచాయితీ కార్మికుల సమ్మె సోమవారం 26వ రోజుకు చేరుకుంది. నార్సింగి మండలంలో గత 26 రోజుల నుంచి సఫాయి కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం, భిక్షాటన చేయడం లాంటి వివిధ పద్దతులలో తమ నిరసన తెలిపారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. పట్టణంలోని కార్మికుల సమ్మె శిబిరానికి సోమవారం బీజేపీ నాయకులు చేరుకుని సమ్మె కు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు 26 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమ్మె కారణంగా చెత్త తరలింపు ఆగిపోయిందని, వర్షా కాలం కావడంతో మామూలుగానే రోగాలు ప్రబలుతాయని, చెత్త కారణంగా రోగాలు వచ్చే ప్రమాదం ఇంకా పెరిగిందన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఈ సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పట్టణ శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, సమ్మె విరమింప జేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్, చంద్రశేఖరలతో పాటు వార్డు సభ్యుడు నరేష్, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు స్వామి, మండల కోశాధికారి గురు పాదం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-మెదక్



వరి పంటకు చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. సోమవారం మెదక్ శివారులోని వ్యవసాయ పొలాల్లో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశించి నష్టం చేస్తున్నట్లు తెలిపారు. అనుకూల వాతావరణం ప్రభావం వల్ల దీని ఉధృతి ఎక్కువ కనిపిస్తుందన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సందీప్, రైతులు సిద్దిరాములు ఉన్నారు.

మీడియా భవనం ఏర్పాటు చేయాలి

మంత్రి హరీశ్ రావుకు పాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు మార్గం మీడియానేనని..మండల కేంద్రంలో మీడియా భవనం ఏర్పాటు చేయాలని మంత్రి తన్నీరు హరీశ్ రావుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సంబధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మండల కేంద్రంలో మీడియా భవన నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాజశేఖర్ రెడ్డి కోరారు.

మరో సారీ కేసీఆర్ పాలన వస్తుంది

నవతెలంగాణ-చేగుంట



రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందేలా చూస్తున్న సీఎం కేసీఆర్ పాలన మరోసారి వస్తుందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం చిట్టోజి పల్లి గ్రామంలో ఎంపీటీసీ గాండ్ల లత నందం లతో కలిసి సింగిల్ ఫేస్ బోరు మోటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నీటి కొరత ఉన్న గ్రామాలలో మండల పరిషత్ నిధుల నుండి ఇప్పటివరకు 27 సింగిల్ ఫేస్ మోటార్లను వివిధ గ్రామాలకు అందించామని, ప్రజల దాహం తీర్చామన్నారు. రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ పాలన కచ్చితంగా వచ్చి తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ పరుశురాం, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ అధ్యక్షుడు యాదగిరి, బూత్ కమిటీ అధ్యక్షులు కృష్ణ, యువత అధ్యక్షుడు నరేష్, నాయకులు మడిగల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే జంక్షన్ మార్పుపై ఆలోచించాలి

కౌన్సిలర్ మామిల్ల ఆంజనేయులు

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణంలో ఏర్పాటు చేయనున్న నేషనల్ హైవే జంక్షన్‌ను అనువైన చోటకు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ మామిల్ల ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఛైర్మెన్ చంద్రపాల్, వైస్ ఛైర్మెన్ మల్లిఖార్జున్ గౌడ్‌లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని ధ్యాన్ చంద్ చౌరస్తా వద్ద మెదక్-బోధన్, మెదక్-ఎల్కతుర్తి నేషనల్ హైవే జంక్షన్ 400 ఫీట్ల వెడల్పుతో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ జంక్షన్ ఏర్పాటు వలన నిరుపేదల నివాస గృహాలు, నూతన నిర్మాణం చేస్తున్న ప్రెస్ క్లబ్ భవనముతో పాటు అనేక భవనాలను కూల్చివేయాల్సిన పరిస్తితి ఉందన్నారు. సుమారు రూ.40 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ కార్యాలయ భవనంతో పాటు గాంధీనగర్‌లో ఉన్న సుమారు 10 నివాస గృహాలు, చౌరస్తాలో ఉన్న నిరుపేద గృహాలు పూర్తి స్థాయిలో పోతున్నట్లు తెలిపారు. ఈ జంక్షన్‌ను అవుసులపల్లి, ఔరంగాబాద్ శివారులోని తీన్ నెంబరు చౌరస్తాకు మార్చాలని, లేదా ఇదే ప్రాంతంలో నిర్మిస్తే జంక్షన్ సైజును తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మెదక్-బోధన్, మెదక్-ఎల్కతుర్తి రెండు హైవే రోడ్లకు తీన్ నంబర్ చౌరస్తా అనువుగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోకి ఔరంగాబాద్, అవుసులపల్లి కలిసినందున మెదక్ పట్టణానికి దూరంగా ఉన్న తీన్ నెంబరు చౌరస్తాకు ఈ జంక్షన్‌ను మార్చితే అందరికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మెదక్ పురపాలక సంఘం ఈ మార్పు పైన పునరాలోచన చేసి ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను రైతులకు అందేలా కృషి చేస్తా



నవతెలంగాణ-నర్సాపూర్ : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయడానికి తన వంతు కృషి చేస్తానని ఏడిఏ సంధ్యారాణి అన్నారు. హైదరాబాద్ గ్రౌండ్ వాటర్ శాఖలో విధులు నిర్వహించిన సంధ్యారాణి నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు.

అప్పుల బాధతో యువకుడు మృతి



నవతెలంగాణ-నిజాంపేట : అప్పుల బాధతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల పరిదిలోని నందగోకుల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్ళితే నందగోకుల్ గ్రామానికి చెందిన దోరగొల్ల దేవరాజు(35) గత కొన్ని రోజులుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. పరిస్థితి బాగోలేనందున అప్పుల బాధతో సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతునికి భార్య మౌనిక ఉన్నారు. ఘటన స్థలానికి ఎఎస్ఐ జయపాల్ రెడ్డి మృతదేహన్ని పరిశీలించి, మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వర్షానికి కూలిన ఇళ్లను పరిశీలించిన ఆర్ఐ

నవతెలంగాణ-కొల్చారం



మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ఇటీవల వర్షానికి కూలిన ఇళ్లను స్థానిక సర్పంచ్ ఉమా రాజా గౌడ్‌తో కలిసి మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోయిన ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదికలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు. అలాగే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం విస్తృతగా పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరూ కూడా నివాసం ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నయ్య, కారోబార్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ మంచి అవకాశం

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



చదువు మధ్యలో మానేసిన వారు చదువును తిరిగి కొనసాగించడానికి ఓపెన్ స్కూల్ ఒక మంచి అవకాశమని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన గోడపత్రిక, కరపత్రం, ప్రాస్పెక్టస్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కారణాల వలన మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్, ఓపెన్ ఇంటర్ ఒక మంచి అవకాశమని తెలిపారు. బాల్య వివాహాలు, ఆర్థిక కారణాలు, సామాజిక కారణాల వలన మధ్యలో పాఠశాలకు వెళ్లలేక చదువు ఆపేసినన విద్యార్థులు తమ చదువును తిరిగి కొనసాగించుకొనే అవకాశం ఈ ఓపెన్ స్కూల్ కల్పిస్తుందని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ సర్టిఫికెట్ మాదిరిగా సమానమైన విలువను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని, ఆగస్టు 10వ తేదీలోగా గడువు ఉందన్నారు. అపరాధ రుసుముతో ఆగస్టు 31 వరకు చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ వెంకట స్వామిని 8008403635, లేదా దగ్గరలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాధాకిషన్, జిల్లా అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ పద్మశ్రీ, పరీక్షల సహాయ కమిషనర్ రామేశ్వర్ ప్రసాద్, పరీక్షల విభాగపు అధికారి శైలేందర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ ,ఆర్థిక సాయం

ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



బాధిత కుటుంబాలకు, అలాగే బీఆర్ఎస్ నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారిని ఆదుకుంటానని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని బి కొండాపూర్, బోనాల గ్రామాలలో శ్రీకాంత్ రెడ్డి, కిష్టయ్యలు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. అనంతరం వారి రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ యాదగిరి , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంగ సుదర్శన్, దౌల్తాబాద్ మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ(మహేష్), దౌల్తాబద్ మండల బీఆర్ఎస్ నాయకులు స్వామి, ఎల్లం, ప్రవిన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని. పాంబండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలను సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. గామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించి. ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నాయకులు అశోక్, వెంకటేష్, మహమ్మద్, చందు పాషా, నర్సింలు, వైశ్య, కృష్ణ ,భాస్కర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలంలోని చిట్టోజి పల్లి గ్రామానికి చెందిన టీ. నర్సమ్మకు చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాండ్ల లత నందం, ఉప సర్పంచ్ పరుశురాం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, బూత్ కమిటీ అధ్యక్షులు నరేష్, నాయకులు సత్యనారాయణ, నరసింహులు, బాలమని, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలను సందర్శించిన డివిజన్ సహాయ సంచాలకురాలు

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి మండలంలోని నార్సింగి పట్టణం, శేరిపల్లి గ్రామంలోని రైతు వేదికలను రామాయంపేట వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు నగరం వసంత సుగుణ సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ఏడాదికి సంబంధించిన రైతు భీమా, రైతు బంధు, పంటల నమోదు వివరాలు, ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం వలన వివిధ పంటల పరిస్థితుల గురించి వ్యవసాయ విస్తరణ అధికారులు వివరాలు వాకబు చేశారు. అనంతరం మండల కేంద్రంలో పలు రైతుల పంట పొలాలను పరిశీలించారు. రైతులకు ఎరువుల యాజమాన్యం, యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, రైతు బంధు సమితి మండల కో-ఆర్డినేటర్ యెన్నం లింగా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారినులు విజృంభణ, దివ్య రైతులు యెన్నం నారాయణ రెడ్డి, పావుడాల బాబు, సంద మల్లేశం, నీరుడి నారాయణ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవ తెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని చండి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను సోమవారం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన మల్లమ్మ, బాలమ్మలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి ఇరు కుటుంబ సభ్యులకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా, ఉప సర్పంచ్ ఎల్లం, మాజీ సర్పంచ్ సంజీవ చారి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో బ్యాగరి పెద్ద నరసయ్య, సీమన్ ఎల్లయ్యలు మరణించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను సోమవారం సర్పంచ్ దోశల బాల్ నర్సు, ఎంపీటీసీ గూటం నవీన్ లు పరామర్శించి వారి కుటుంబాలకు రూ.5 వేల చొప్పు రెండు కుటుంబాలకు నేరుగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలిటి శ్రీను, గౌరీ దయాకర్, చంద్రయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరిలో కలుపు యాజమాన్యం చేపట్టాలి : ఏవో నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల కలుపు మందులు లభిస్తున్నాయని, ఏ పైరుకు, ఏ మందును ఎంత మోతాదులో, ఏ సమయంలో, ఎలా వాడాలో అన్ని వివరాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాత మాత్రమే పిచికారి చేసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి. నాగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మర్కుక్‌లో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల్లో వరి సాగు చేసే రైతులు కలుపు యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పాటించాల్సిన సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్ , రైతులు, తదితరులున్నారు.



In The Court of The Hon'ble Special Judicial Magisrate of First Class (Mobile) for trial of cases under PCR Act Cum II Additional Junior civil Judge. At Sangareddy

OS No. 206 Of 2023

Between:
Ismail Bee & Others
.......Plaintiffs

AND

The Tahsildar & Another
......Defendants

To
All Concerned

Please Take Notice, the above-named plaintiffs Has filed the above said suit for Declaration in respect of the Suit property, i.e Sy. No.142/A, extent Ac.0.18 Guntas and Sy.142/AA Extent Ac. 0.17 Guntas, total extent Ac.0.35 Guntas situated at Kasal Village, Hatnoora Mandal, Sangareddy District. The Honble SJMFC Cum II Addl Junior Civil Judge at Sangareddy, Has posted the matter on 24-08-2023 at 10.30 am for your appearance in person or though counsel duly instructed. failling which the matter will be decided exparte in Your absence.

(By Order of Court)

M/s. DUCK HAWK LAW FIRM
SYED MUDASSIR RAHMAN
V. KRANTHI KUMAR
Advocates & Associates
Ph: 9985323251, 9492078620

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-కొండపాక

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఎలాంటి వ్యాధులు దరిచేరవని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రజిని విద్యార్థులకు సూచించారు. కొండపాక ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఒకరి నుంచి ఒకరికి కొన్ని వ్యాధులు సోకే ప్రస్తుత సీజన్లో విద్యార్థులు చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారాలను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, ఆయుష్ సిబ్బంది శివ తదితరులు ఉన్నారు. ఆయుష్ బుక్ లెట్ లను విద్యార్థులకు అందజేశారు.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని మైసంపల్లి,అప్పలాయ చెరువు, రాజగోపాల్ పేట,ఖాతా గ్రామాలకు చెందిన వారికి లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ ను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖాతా గ్రామ సర్పంచ్ దశమంతారెడ్డి,గట్టు శ్రీనివాస్,ఆర్టీవో మెంబర్ ఇర్షాద్ హుస్సేన్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి,నియోజకవర్గ యువజన అధ్యక్షుడు నిమ్మ రజినీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అప్పల శేకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామ శివారులో ఉన్న కల్వర్టుపై రూ.2.72 కోట్ల వ్యయంతో నిర్మించే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కుంభకర్ణ నిద్రపోయి ప్రజా సమస్యలను మరిచిన కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, చెరువులు పొంగి పొర్లుతుండడంతో జిల్లాల్లో, నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు విపత్తు నివారణ చర్యలు చేపడుతుంటే ప్రతిపక్షాలు తమవంతు సహకారం అందించక పోగా రాజకీయాలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.. గత ప్రభుత్వాల హయాంలో చిన్నపాటి వర్షాలకు చెరువులు తెగి గ్రామాలు



మునిగేవని, తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించడంతో విపత్తులను సైతం ఎదుర్కోగలుగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, గ్రామ సర్పంచ్ కొమ్ముల స్వప్న, ఎంపీటీసీ గదరాజు యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ కె.రాము, ఏఈఈ సందీప్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం, ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ తాటికొండ సదానందం,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా పాస్టర్లు శాంతియుత ర్యాలీ



నవతెలంగాణ-మద్దూరు

మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు వ్యతిరేకంగా మద్దూరు మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారన్నారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్రంలోని క్రైస్తవులపై అనేక దాడులు జరుగుతున్నాయని వారన్నారు. బీజేపీ పార్టీ భారత మాతాకీ జై కొట్టుకుంటూ ఒకపక్క భారతదేశంలో ఉన్న మహిళలను నగ్నంగా ర్యాలీ తీయించడమేంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మణిపూర్ ఘటన బాధితులకు అండగా నిలిచి ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి బోప్ప కనకమ్మ నాగయ్య పాస్టర్లు, పాల్గొన్నారు

మర్మములలో మొక్కల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలోని ప్రజలకు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుంద రగిరి స్రవంతి పరశురాములు గౌడ్‌లు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేసిన ప్రతి మొక్కను నాటి సంరక్షించే బాధ్యత ప్రజలు తీసుకోవాలని వారన్నారు. మొక్కలు నాటడం వల్ల అధిక వర్షాలు వస్తాయని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఈసీ పరశురాం,పంచాయతీ కార్యదర్శ కవిత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

బీసీ ఐక్యవేదికను బలోపేతం చేస్తాం

- చట్టసభలో ప్రాధాన్యత కల్పించే వరకు పోరాటం సాగిస్తాం
- గజ్వేల్ బీసీ కులాల ఐక్యవేదిక జేఏసీ



నవతెలంగాణ-గజ్వేల్

బీసీ కులాల ఐక్యవేదికను బలోపేతం చేసి చట్టసభలో రిజర్వేషన్ల ప్రకారం అవకాశం కల్పించే వరకు పోరాటం సాగిస్తామని గజ్వేల్ బీసీ కులాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక టీవై ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బీసీ ఐక్యవేదిక సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బీసీ కులాల ఐక్యవేదిక కమిటీలు వేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఉదయం ప్రారంభమైన రౌండ్ టేబుల్ సమావేశం సాయంత్రం వరకు కొనసాగింది. ఈ సమావేశంలో బీసీ కులాల ఐక్యవేదిక అనేక నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తామని ప్రకటించింది. గజ్వేల్ నియోజకవర్గం లోని 9 మండలాల్లో ప్రతి మండలంలో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మం డలంలోని బీసీ కులాలను ఏకం చేసి సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఈ సమావేశాలు కాకుం డా నిరంతరంగా బీసీ కులాల ఐక్యవేదిక ఇక ముందు నిరంతరం గా ఉద్యమిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. పార్టీలకతీ తంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులు ఏకమై ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. రాజకీయాలు పదవులు పక్కకు పెట్టి బిసి నినాదాలు చట్టసభల్లో సీట్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామ న్నారు. బీసీ రాజాధికారాన్ని సాధించాలని లక్ష్యంతోనే గజ్వేల్



నియోజకవర్గం కేంద్రంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సారి వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు వరకు బీసీ రిజర్వేషన్ ప్రకారం రావలసిన శాతం సీట్ల కోసం పోరాటం తప్పదన్నా రు. బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులు ఐలయ్య, మాజీ మున్సిప ల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, మాజీ జెడ్పిటిసి యాదవ్ గౌడ్,నాచారం ట్రస్ట్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి,, అక్కారం సర్పంచ్ బాలచంద్రం, మాజీ ఎంపీటీసీ బాలచందర్, తెలంగాణ రక్షణ సమితి నాయకులు ఇంద్ర గౌడ్, బీసీ సంఘం నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు, విట్టల్, గుంటుకు శ్రీనివాస్, మనోహర్ యాదవ్, రమణాకర్, రాజేశం, చంద నరసింహులు, ఇక్బాల్, గుంటుక బిక్షపతి, తుమ్మ శ్రీనివాస్, వినోద్, రాజు యాదవ్, పరమేశ్వర్ చారి, ఎల్లేష్, కన్న యాదవ్, నాగరాజ్ గౌడ్,

హామీలు ఇవ్వటమే... అమలు శూన్యం

- బీఎస్ఆర్ కెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ ప్రభుత్వానికి హామీలు ఇవ్వడమే తప్ప... వాటిని అమలు చేయడం శూన్యమని, కొత్తగా కార్మికులను మోసం చేసేందుకు మరో ఉచిత హామీని ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని, వాటిని కార్మికులు నమ్మొద్దు అంటూ బీఎస్ఆర్ కెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో గుర్తుకురాని కార్మికులు ఈ ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తుకొచ్చారా అని అన్నారు. ఎన్నికల కోసమే బూటకపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ విద్యను అందించాలని, ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, బీమా కింద రూ.10 లక్షలు చెల్లించాలని, అనేక డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా కార్మికులను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్మికులకు అందించే బీమాలో ఇప్పుడు రూ.6 లక్షలకు పైగా వస్తున్నదని తాజాగా ఐదు లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించడంలో మతలబు ఏమిటన్నారు. కార్మికులకు వస్తున్న సౌకర్యాలు అన్ని గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అమలు చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంతవరకు కార్మికులకు ఏమీ చేయలేదన్నారు. ఓట్ల కోసం కార్మికులకు దగ్గరికి వచ్చే నాయకులను కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఆదివారం జరిగిన కార్మికుల సభ కాదని... అది కేవలం బీఆర్ఎస్ నాయకుల సభేనన్నారు. ఈ కార్యక్రమంలో తోట్ల నర్సింలు, నూకల ఎల్లం, బాలకిషన్, కోటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట సాగు నమోదు చేసుకోవాలి

- ఏఈఓ మెట్టు ప్రవీణ్



నవతెలంగాణ- దౌల్తాబాద్:

వర్షాకాలంలో అన్నదాతలు సాగుచేసిన పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈఓ మెట్టు ప్రవీణ్ తెలిపారు. మండల పరిధిలోని ముబారస్ పూర్ రైతు వేదిక పరిధిలోని హైమత్ నగర్ గ్రామంలో రైతులు సాగుచేసిన పంట వివరాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే అన్నదాతలు సాగుచేసిన పంట వివరాలను తప్పనిసరిగా వ్యవసాయ శాఖ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వం పంట కొనుగోలు చేయడానికి వీలుగా ఉంటుందన్నారు. లేనిపక్షంలో పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మడానికి వీలు ఉండదని తెలిపారు. ఆదివారం నాటికి 50% పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగతా 50% త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు అదే మాదిరిగా ప్రభుత్వం ఉచితంగా అందించే రైతు బీమా కోసం అన్నదాతలు ఆగస్టు 5వ తేదీ నాటికి నమోదు చేసుకోవాలన్నారు. అనివార్య కారణాలవల్ల రైతు మృతి చెందితే వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమత్ నగర్ సర్పంచ్ కుమారుడు భాష, రైతు సమన్వయ సమితి సభ్యులు మస్తాన్, పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి

- గజ్వేల్ ఏసీపీ రమేష్

నవతెలంగాణ-మర్కుక్

సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఏసీపీ రమేష్ సూచించారు. సోమవారం మర్కుక్ కేజీబీవీ పాఠశాలలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భరోసా సెంటర్లో పోక్సో కేసులలో 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళలు గృహహింసకు వరకట్నం, శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాలు, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్ర



మంలో మర్కుక్ ఎస్ఐ డి.శంకర్, పాఠశాల ఎస్ఓ బాగ్యలక్ష్మీ ఉపాధ్యాయురాలు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ అమృత్, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, కానిస్టేబుళ్లు యుగంధర్, అన్వేష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి తదితరులున్నారు.

30 అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం



నవతెలంగాణ-దుబ్బాక

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం దుబ్బాక పట్టణ కేంద్రం లోని మున్సిపల్ కార్యాల యంలో చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 30 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. ప్రతీ వార్డుకు రూ.1 లక్ష చొప్పున అత్యవసర, శానిటేషన్ కోసం, డీఆర్ సిసి వర్మి కంపోస్ట్ షెడ్ వద్ద మిగిలి ఉన్న పనుల కోసం రూ.15 లక్షలు, పట్టణంలోని 18వ వార్డులో చిల్డ్రన్స్ పార్క్ వద్ద మిగిలి ఉన్న పనులకు రూ.10 లక్షలు, శానిటైజేషన్ పనులు, ఇతర పరికరాలు, దుస్తుల కొనుగోలు కోసం రూ.8 లక్షలు వ్యయం చేసేందుకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కమిషనర్ గణేష్ రెడ్డి వివరించారు. వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా శ్యామ్ యాదవ్

నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పయ్యావుల శ్యామ్ యాదవ్‌ను నియమిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ యాదవులు విద్యాపరంగా ఇప్పటికి అత్యధిక డ్రాపౌట్స్‌తో వెనుకబడి ఉన్నారని, వారికి కెరీర్ గైడెన్స్ అందిస్తూ ఆధునాతన, శాస్త్ర, సాంకేతిక, నైపుణ్యంతో కూడిన ఉన్నత విద్య అందుకునేలా మన విద్యార్థి విభాగం ప్రోత్సహించాలన్నారు. పయ్యావుల శ్యామ్ యాదవ్ మంచి అంకితభావం ఉన్న ఉన్నత విద్యావంతుడని, 2006 నుంచి తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారుడన్నారు. ఇటీవలే రాష్ట్రంలో నే ప్రప్రథమంగా పెద్దల ఆదేశంతో సిద్దిపేటలో పదవతరగతిలో 10 జీపీఏ సాధించిన యాదవ విద్యార్థులకు ప్రోత్సాహం, వారి తల్లితండ్రులకు సత్కారం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆదర్శపూరిత కార్యక్రమాలు చేపట్టి, అందరిని సమన్వయం చేస్తూ, పెద్దల సహకారంతో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు, పయ్యావుల రాములు యాదవ్, సిద్దిపేట అర్బన్



మండల అధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అయితం రాజు యాదవ్, జిల్లా కార్యదర్శి ఎద్దు యాదగిరి యాదవ్, జిల్లా యువత నాయకులు చింతల సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్రాహ్మణ పరిషత్‌లో కంటిపొర (క్యాట్రాక్ట్) ఆపరేషన్ శిబిరం

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని బ్రాహ్మణ పరిషత్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో ఆగస్టు 1న కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాశీనాథ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో మోతే బిందు ఉన్నట్లు గుర్తించిన వారికి మాత్రమే మరోసారి కంటి పరీక్షలు చేసి, ఆపరేషన్ కు పంపించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి సహకారంతో హైదరాబాదుకు చెందిన శంకర్ నేత్రాలయ హాస్పిటల్ సౌజన్యంతో సిద్దిపేట పట్టణంలోని, 7, 8, 9, 10, 11, 12, 13, 14,కు సంబంధించిన వార్డులకు కోటిలింగాల గుడి సమీపంలోని బ్రాహ్మణ పరిషత్ కమ్యూనిటీ హాల్లో స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్క డి క్యాంపులో గుర్తించిన వారికి కంటి ఆపరేషన్ కు అవసరమైన అన్ని పరీక్షలు బి పి, షుగర్, రక్త పరీక్షలు ఇక్కడే చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని, సిద్దిపేట జిల్లాలో చూపు మందగించిన వారికి చూపును ప్రసాదించాల నే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

కొమురవెల్లి ఎస్ఐగా నాగరాజు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి ఎస్ఐగా ఎం. నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎస్ఐ ఇటీవ ల జిల్లాలోని జగదేవ్‌పూర్ మండ లానికి బదిలీ అయ్యారు. నూత నంగా వచ్చిన ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా అడిషనల్ డీసీపీ(అడ్మిన్) మహేందర్‌ను కలిశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

- మృతి చెందిన బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సాయం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పబ్బ అశోక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకురాలు పబ్బ మాధవి, ఇటీవల కాశి పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని పులిమామిడి కిష్టాపూర్ బోనాల రోడ్డు ప్రమాదం గురై తీవ్ర గాయాలైన వారిని పరామర్శించారు. మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన గుడిసి శంకర్ గౌడ్, అధిక సేవించి ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. వ్యవసాయ పొలంలో పడి మృతి చెందిన పద్మను వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రజాహిత ఫౌండేషన్ పక్షాన అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిర ,దౌల్తాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, దౌల్తాబాద్ వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా, రాయపోల్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి ,ఆత్మ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ ,దౌల్తాబాద్ టిఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ, కోనాపూర్‌ఉప సర్పంచ్ అందే రాజిరెడ్డి గువ్వలెగి తెరాస నాయకులు ఎల్లం ,సందీప్, ప్రవిన్, కమ్మరి బాల్ చారి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మనిదీప వర్ణన పూజా కార్యక్రమం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ వేంకటేశ్వర దేవాలయం అధ్యక్షులు బుక్క రమేష్ విరిజ దంపతుల ఆధ్వర్యం లో వారి స్వగృహంలో మనిదీప వర్ణన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారి శ్లోకం చదువుతూ భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు నందబాల శర్మ మాట్లాడుతూ మణిద్వీపం అనే ఒక ద్వీపం లో చింతామణి అనే గృహంలో నివసించే భువనేశ్వరి దేవి మాతను ప్రార్థించి పూజించిన,దోషాలు తొలగి, కోరిన కోర్కెలు నెరవేరుతాయని,వాస్తు దోషాలు, దరిచేరవని. మణిద్వీప పారాయణం చేసిన వారికి, విన్న వారికి అంతా శుభం కలుగుతుంది అని ఎంతో ప్రాముఖ్యత చెందిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమం నిర్వహించిన బుక్క రమేష్ విరిజ దంపతులకు భువనేశ్వరి మాత, ముక్కోటి దేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు.

బాధిత కుటుంబానికి ఓరుగంటి పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామానికి చెందిన చెప్యాల లింగయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృ తి చెందగా సోమవారం ఆహార భద్రత మండలి సభ్యు డు ఓరుగంటి ఆనంద్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఓరుగంటి యువసేన సభ్యులు అయన వెంట పాల్గొన్నారు.

కోట మైసమ్మ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త

నవతెలంగాణ -గజ్వేల్

ఇంద్రపార్క్ చౌరస్తా నుండి కోట మైసమ్మ దేవాలయం వరకు రోడ్డు వెడల్పు నిర్మాణాన్ని చేపట్టారు. కొన్ని రోజులుగా రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఇండ్ల తొలగింపులో జాప్యం జరిగిందని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించి ఆదుకుంటుందని అన్నారు. రోడ్డుకు అంతర్గత మురికి కాల్వ నిర్మాణం పూర్తయిందని, మరో 20 రోజుల్లో రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత రోడ్డు భవనాల ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. త్వరలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అసంపూర్తి పనులపై



అధికారులు దృష్టి పెట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంద్రపార్క్ కోట మైసమ్మ రోడ్డు రైల్వే లైన్ లింక్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్



రావు ప్రత్యేక దృష్టితోనే రోడ్డు అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో పట్టణ రూపురేఖలు మారుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్ కమిషనర్ విద్యాధర్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, స్థానిక కౌన్సిలర్లు కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్యా రాణి శ్రీధర్, ఇంజనీరింగ్ అధికారులు ధనరాజ్, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి గ్రామంలోని ఉమామహేశ్వర దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక శ్రావణం పురస్కరించుకొని ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ మాత పారాయణం చేశారు. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి 33 సంఖ్యతో 33 రకాల ప్రసాదాన్ని సమర్పించారు. అమ్మవారికి సామూహిక ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-సిద్దిపేట

భవన నిర్మాణ రంగాల కార్మికుల జిల్లా భవనం కోసం ఎకరం స్థలం, నిధులను కేటాయిస్తూ ప్రకటించిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డి చిత్రపటాలకు బీఎస్ఆర్‌కే ఎస్ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ జిల్లా మహాసభలో మంత్రి హరీశ్ రావు కార్మికులకు అడిగినదాన కంటే ఎక్కువగా వరాలు ఇచ్చారని అన్నారు. సభలో కార్మికులు తమ సమస్యలను చెప్పుకోగానే వెంటనే కార్మిక శాఖ మంత్రి కి ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించడం గొప్ప విషయం అన్నారు. లేబర్ లేబర్ కార్డు రెన్యువల్ ను 10 సంవత్సరాలకు పెంచడం, 1. 30 లక్షల నుండి 3 లక్షలకు పెంచడం, తన సొంత ఖర్చులతో మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్మికుల కోసం ప్రత్యేకంగా, ఉచితంగా లేబర్ కార్డులు అందజేస్తున్నందుకు మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు ప్రభుత్వం అందించే ఎక్స్‌గ్రేషియను 10 లక్షలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటే తాము అన్నివేళలా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఆర్ కె ఎస్ నాయకులు ప్రశాంత్, సత్యం, పరుశ రాములు, శ్రీనివాస్, కనకయ్య ,నరసింహులు, అత్తర్



తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ ఎస్ఐని కలిసిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా డి.శంకర్ ఆది వారం బాధ్యతలు స్వీక రించారు. సోమవారం మర్కుక్ సర్పంచ్ అ చ్చంగారి భాస్కర్, బీఆర్ ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వర్ధరాజ్ పూర్ సర్పంచ్ అప్పాల ప్రవీణ్, నాయకులు మొండి బిక్షపతి,తుమ్మ కృష్ణ,దుద్దెడ రాములుగౌడ్,శ్రీనివాస్ రెడ్డి,జంపల్లి శ్రీనివాస్, కుమ్మరి కన్నయ్య, పుట్ట నర్సింలు, అజయ్ రెడ్డి, కొండల్ రెడ్డి, కానమైన రాజు,బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు గీసు మల్లేష్,బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నవీన్, శ్రీశైలం, శేఖర్, బాలస్వామి, వరదరాజ్ పూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంతని నర్సింలు, ఉపాధ్యక్షులు గొడుగు నర్సింలు, మాడమైన కిష్టయ్య అంతని ఐలయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ

ఎస్ఐ గంగరాజుకు సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా సభ్యులు ఇటీవలే దుబ్బాక పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్ఐ వి.గంగరాజును స్టేట్ సెక్రటరీ చింతు గణేష్, జిల్లా అధ్యక్షుడు చెక్కపల్లి మహేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దొమ్మట దేవరాజ్, పర్శరాములు, చింతు ప్రవీణ్, నారం ప్రభుదాస్, కీసరి శ్రీనివాస్, కిషన్ పలువురున్నారు.

అందరూ కలిసిమెలిసి ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏఎస్ఐ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొల్లి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరుల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరినీ కులం పేరుతో కించపరచరాదని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆలేటి యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లర్నింగ్ లైసెన్సుల అందజేత



నవతెలంగాణ - దుబ్బాక

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ప్రత్యేక సహకారంతో నియోజకవర్గంలోని యువతీ యువకులకు అందజేస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల ప్రక్రియలో భాగంగా సిద్దిపేటలోని ఆర్టిఓ కార్యాలయంలో 120 లర్నింగ్ లైసెన్సులను అందజేయడం జరిగిందని పెద్దగుండవెల్లి ఎంపీటీసీ రవి గౌడ్ తెలిపారు. సోమవారం పెద్దగుండవెల్లి, రగోత్తంపల్లి గ్రామాలకు చెందిన 120 మంది యువతకు లర్నింగ్ లైసెన్స్‌లను అందించామన్నారు.

చెస్ పోటీల విజేతలకు బహుమతుల అందజేత



నవ తెలంగాణ- గజ్వేల్

జులై 20 అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాలిగామ విద్యార్థిని విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు స్థానిక జాలిగామ గిరిపల్లి ఎంపీటీసీ రాజి రెడ్డి బహుమతులు అందజేశారు. చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు ఆటలు కూడా చాలా ముఖ్యమన్నారు. చెస్ ఆడడంవల్ల మెదడు చాలా చురుకుగా పని చేస్తుందని జ్ఞాపకశక్తి పెంచుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శారద, పిఈటి నాగేష్ పాల్గొన్నారు.

పాట్ల పట్టా సర్టిఫికెట్ల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కావేరి సీడ్స్ సౌజన్యంతో నూతనంగా నిర్మించిన కెసిఆర్ కాలనీలో అర్హులైన 19 మంది పేదవారికి ఖాళీ పాట్ల పట్టా సర్టిఫికెట్‌లను సోమవారం మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, తహసీల్దారు భాగ్య రేఖ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ నాచారం గుట్ట ట్రస్ట్ చైర్మన్ హరిపంతులు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పిట్ల మహేష్,కావేరీ కంపెనీ సిబ్బంది నర్సింహారెడ్డి తదితరులున్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన ఏసీపీ రమేష్

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బాలికలకు పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి సోమవారం గజ్వేల్ ఏసీపీ రమేష్, ఎస్ఐ చంద్రమోహన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ అమృత్, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, కానిస్టేబుళ్లు యుగంధర్, అన్వేష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి పాల్గొన్నారు.

ఉమ్మాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సతీష్ మాట్లాడుతూ గ్రామంలో కులమత బేధాలు లేకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా వివక్షకు గురైతే ఫిర్యాదు చేయాలని తెలిపారు. సర్పంచ్ ప్రేమలత పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల అవతారం ఎత్తిన నాయకుడు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

సఫాయి కార్మికులు 26 రోజులుగా సమ్మె చేయడంతో మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామాలలో పేరుకుపోయింది. గ్రామంలో చెత్తను తొలగించడానికి బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది సత్తయ్య, జాతీయ ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారి యాకట్ రవీందర్, మరికొందరు యువకులు పంచాయతీ కార్మికులుగా అవతారమెత్తారు. గ్రామంలో చెత్తను తొలగించారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ కొండపాక

భవన నిర్మాణ రంగ కార్మికులకు అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కేంద్ర%శీ% ఏర్పాటు చేశారు. శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించి సర్పంచ్ మహదేవ్ మాట్లాడారు. 15 రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉండి భవన నిర్మాణ పనులలో నిత్యం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులకు హాజరు కావచ్చన్నారు. శిక్షణ తరగతులలో నాణ్యత, భద్రత, ఉత్పత్తిలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు బాల్ నర్స్, ఉమామహేశ్వర శర్మలు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల స్థలంలో ఆశావహుల గుడిసెలు

నవతెలంగాణ-బెజ్జంకి

సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఆశావహుల ఆశలు అడిఆశాలవుతున్నాయనే అవేదనతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన డబుల్ ఇండ్ల స్థలంలో గుడిసెలు వేసి నిరసన తెలిపారు. మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో డబుల్ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 2018లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఏండ్లుగా ఎదురుచూస్తున్న స్వంత ఇంటి కల నెరవేర్చడంలో స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తూ శంకుస్థాపన చేసిన డబుల్ ఇండ్ల స్థలంలో సోమవారం ఆశవాహులు గుడిసెలు నిర్మించుకున్నారు. ఆశవాహులకు మద్దతుగా బీఎస్పీ నాయకులు సందర్శించి మాట్లాడారు.ప్రజా సమస్యలను విస్మరించిన ఘనత మండల ప్రజాప్రతినిధు లదేనని.. రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రత్యేక చోరవ చూపి బేగంపేట గ్రామంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేసిన డబుల్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ఆశవాహులకు అండగా నిలువాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు.బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం,నియోజవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్,ఆశవాహులు పాల్గొన్నారు.

ఎస్ఐ గంగరాజుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సన్మానం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నూతన ఎస్ఐ వి.గంగరాజును మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కౌన్సిల్ సభ్యులతో కలిసి సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకృష్ణ గౌడ్, కౌన్సిలర్లు నందాల శ్రీజ శ్రీకాంత్,పల్లె మీన రామస్వామి గౌడ్, గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, ఆస యాదగిరి, ఆస సులోచన స్వామి, లోంక రాజవ్వ లచ్చయ్య, దేవుని లలిత చంద్రయ్య కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, ఎంగారి రాజిరెడ్డి పలువురున్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ పండ్ నిరుపేదలకు వరం అని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవా రం కాన్గల్ గ్రామనికి చెందిన కాముని భాగ్య పురు షోత్తం కూతురికి రూ.18 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందుతుందన్నాయని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల కు మంచి చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు.ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీధర్,మాదారం ప్రశాం త్ టిఆర్ఎస్ నాయకులు,యాదయ్య పాల్గొన్నారు.

వరినాట్లలో నీళ్లు తగ్గించండి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల మండల వ్యాప్తంగా ఎడతెరపు లేకుండా కురిసిన వర్షంతో రోగాల పాలైన వరినాట్లను సోమవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి అంబటి రాజాగౌడ్ పరిశించారు. వర్షాలు కురవడంతో ఏరుకుళ్లు, మోగి పురుగు తెగుళ్ల వస్తాయని, నారు మడిలో నీటిని తక్కువ పెట్టడంతో తెగుళ్ల నుంచి వరి చేను కాపాడుకోవచ్చని అన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామానికి చెందిన పసులది రాజయ్య ఇటీవల పురుగుల మందు సేవించి గాంధీ ఆసుపత్రిలో చికిత్స మృతి చెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబాన్ని సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ స్వామి, బీజేపీ మండల కార్యదర్శి బోటుక లక్ష్మణ్, సిద్ధులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందే గ్రామాలను చుట్టేస్తున్న కాంగ్రెస్

ఇంటింటికి కాంగ్రెస్ పేరుతో
ముందుకు వెళ్తున్న నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నాలుగు నెలల్లో జరుగనున్న నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి కాంగ్రెస్ అనే పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి వర్షాలను సైతం లెక్కచేయకుండా ఉదయం ఆరు గంటలకే గ్రామాల్లో వాలిపోతున్నారు. మొత్తం తొమ్మిది మండలాల్లో ఇంటింటికి కాంగ్రెస్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని రంగంలో దిగారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ డిక్లరేషన్ పొరాలతో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గంలో మనోహరాబాద్ మండలంలో ప్రచారాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో కొలకల్ నుంచి ప్రారంభించి మండలములో వారం రోజులపాటు ప్రచారం నిర్వహించారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ప్రజలకు వివరిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎప్పుడైనా చూశారా మీరు అంటూ ప్రజలను అడుగుతున్నారు. పేదలకు వెంటనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులు అక్కడికి వెళ్తగా ప్రజలు నిలదీశారు. ప్రస్తుతం కుకునూరు పల్లి మండలంలో రాయవరం గ్రామం నుంచి ప్రచారాన్ని నాలుగు రోజుల క్రితం ప్రారంభించారు. ఆ గ్రామంలో ప్రచారం అయ్యేవరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆ గ్రామంలోని నిద్రిస్తున్నారు. దీంతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని ఇస్తుంది. అదేవిధంగా మరోపక్క బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ తగిన ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో నర్సారెడ్డి ప్రజల్లో విస్తృతంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారి.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్



నవ తెలంగాణ-దౌల్తాబాద్
రైతు బీమాకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిరుమలాపూర్‌లో ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు బీమా అర్హులుగా ఉన్న అన్నదాతలు స్థానిక వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారిని మాధవి ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అన్నదాతకు ప్రమాదం సంభవించి మృతి చెందినా, వారి కుటుంబానికి ఎంతో భరోసాగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి మాధవి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డమీది సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, జాతీయ ఉపాధి హామీ క్షేత్రస్థాయి యాకటి రవీందర్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ్ కుమార్‌ను కలిసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్



నవ తెలంగాణ-సిద్దిపేట
హైదరాబాదులో మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసినట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీపై చర్చించినట్లు తెలిపారు. సిద్దిపేట కాంగ్రెస్ కార్యకర్తల బాధలు, సిద్దిపేటకు 25 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే లేకున్నా ఎంతోమంది కరుడు గట్టిన కాంగ్రెస్ వాదులు భయపడకుండా ఉన్నారన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు, ఎల్లవేళల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సామాన్ల సంతోష్, రాంబాబు, హబీబ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ సిలిండర్, స్టౌ అందజేత

దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ బృందం



నవతెలంగాణ-బెజ్జంకి
మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణకు స్థానిక దాతలు సహకారమందజేసి ఔన్యత్యాన్ని చాటారు. మండల కేంద్రానికి చెందిన జిల్లా సతీశ్, బోనగిరి రాజేందర్, వాసమల్ల రమేశ్, వేముల శంకర్, గొల్లపల్లి రాజు, రాధారం బాలయ్య మధ్యహ్న భోజన నిర్వహణకు రెండు గ్యాస్ సిలిండర్లు, స్టౌ ప్రాథమిక పాఠశాలకు ఎంఈఓ పావని,ప్రధానోపాధ్యాయుడు శంకర చారి సమక్షంలో అందజేశారు. దాతలకు ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

సీఐ కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ సిఐ ఎర్రల్ల కిరణ్ కు సోమవారం హుస్నాబాద్ ప్రజా ప్రతినిధులు సర్కిల్ కార్యాలయంలో సీఐ కిరణ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అనిల్ గౌడు , హుస్నాబాద్ పట్టణ కౌన్సిలర్ బొజ్జ హరీశ్, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాం, ఓబీసీ సంచారజాతుల ఉపాధ్యక్షులు సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు వేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, గడ్డం సదానందం పాల్గొన్నారు.



నవతెలంగాణ-అక్కన్నపేట
అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అక్కన్నపేట మండలం యూత్ ఉపాధ్యక్షులు పాక సురేష్ సోమవారం సిఐ ఎర్రల్ల కిరణ్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి సేవలు మరువలేనివి

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి.



నవతెలంగాణ-తొగుట
తొగుట ఎస్ఐగా పనిచేసిన బొకూరి కర్ణాకర్ రెడ్డి సేవలు మరువలేనివని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట నుంచి మనోహరబాద్ ఎస్ఐగా బదిలీ పై కర్ణాకర్ రెడ్డి వెళుతుండగా సర్పంచ్ బొడ్డు నర్సింలుతో కలిసి సన్మానం చేశారు. ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐ విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుతారి రమేష్, నర్సింహారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్,కుర్మ పోచ య్యాబాస్కర్ గౌడ్ అదే విధంగా పోలీసు సిబ్బంది యెస్ఐ విడుకోలు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీకోర్టు తీర్పు ప్రకారం వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి
సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో, పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమమ్ టైమ్ స్కేల్‌ను అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు వారి ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు శేషాద్రి, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షా. కెజిబివి, యుఆర్ఎస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమన్ టైమ్ స్కేల్ అమలు చేసి ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రేయ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు ఉమాదేవి మధుసూదన్ దత్తు శ్రీనివాసరాజు రాజు కృష్ణయ్య నాగరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-దౌల్తాబాద్ : మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు వేమ యాదగిరి మాతృమూర్తి వేమ మల్లమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా వారి కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమ శ్రీనివాస్ సర్పంచ్ వేమ జనార్ధన్, గ్రామ అధ్యక్షుడు సత్యం, క్రిష్ణభూపతి,స్వామి, స్వామి గోపి,చంద్రం, సుధాకర్ ఉన్నారు.

నూతన ఎస్సై గా షేక్ మహబూబ్



చిలిపిచేడ్-నవతెలంగాణ
చిలిపిచేడ్ మండల ఎస్సైగా షేక్ మహబూబ్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన మహమ్మద్ గౌస్ బదిలీపై కొల్చారం పీఎస్ కు వెళ్లారు. సిద్దిపేట జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహబూబ్ ఎన్నికల నియమావళి ప్రకారం బదిలీ కాగా నేడు బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల రక్షణ కోసం ప్రజలు సహకరించాలని మండల ప్రజలకు సూచించారు .

రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



నవ తెలంగాణ -దుబ్బాక
దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డుకు చెందిన గుండవెల్లి స్వామి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మంజూరైన రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం స్వామి తల్లిదండ్రులు జయమ్మ-బుచ్చెల్లయ్యలకు అందజేసినట్లు 2వ వార్డ్ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి తెలిపారు. గుండవెల్లి స్వామి పేరిట ఏడాదికి రూ.500 లతో "ఎస్ బిఐ- పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్"ను చేయించారని, రోడ్డు ప్రమాదంలో మరణించిన స్వామి కి ఎస్ బిఐ తరపున రూ.10 లక్షలు మంజూరైనట్లు ఎస్‌బిఐ దుబ్బాక బ్రాంచ్ మేనేజర్ ఎస్.సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామి తల్లిదండ్రులు కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి,ఎస్.బి.ఐ మేనేజర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ 46వ బూత్ అధ్యక్షుడు చెరుకు దేవరాజ్ ఉన్నారు.

ఘనంగా ఎంపీపీ కరుణాకర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల
చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కడవేరుగు గ్రామ శివారులో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సోమవారం జనగామ ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన అనంతరం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో ఎంపీపీ కర్ణాకర్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం చేర్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కూడా పలువురు మండల, చేర్యాల పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంపీపీతో కేక్ కట్ చేయించారు. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్, బీఆర్ఎస్ యూత్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు యాట బిక్షపతి, ఎర్రోళ్ల యాదగిరి, ఉల్లంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ యందు నూతన ఎస్ఐగా జీ.నరేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కోహెడ మండలంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై బెజ్జంకి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.